

# ముద్దుగుమ్మతో ముగ్గురబ్బాయిలు

కొంపెల్ల విశ్వం

"రంభా ఊర్వశి తలదన్నే రమణీ లలామ
ఎవరీమె'' అని పాడాడు అబ్బాయి —
అమ్మాయి వెనకజేరి.

"ఇంద్రుని చంద్రుని అందాలు యిని
సొమ్మే కాబోలు'' అని ఆ అమ్మాయి ద
లేదు.

వెంటపడ్డాడు అబ్బాయి. పడనిచ్చింది
అమ్మాయి. వెంటపడిన అబ్బాయిపేరు ము
రామ్. పడనిచ్చిన అమ్మాయి పేరు రా
రాణి.

మర్నాడు మళ్ళి యిదే తంతు. ఆ అమ్మాయి కోరగా చూపింది. అబ్బాయి గీరగా నవ్వాడు.

"ఏం ఒళ్ళెలావుంది?" ఆ అమ్మాయి చూపుకి అర్థం.

"మనమంటే మరి ఏమనుకున్నావ్?" అబ్బాయి నవ్వులోని వ్యంగ్యం.

"ఇటుచూడు రాధారాణీ!" అబ్బాయి పలకరించాడు.

అమ్మాయి చూళ్ళేదు.

"ప్లీజ్ ఒక్కసారి!" అభ్యర్థన.


అమ్మాయి ఉలకలేదు, పలకలేదు.

"ఒక్కసారంటే ఒక్కసారి. ప్లీజ్!" అబ్బాయిగారి ఆక్రందన.

చూసింది రాధారాణి, ఒక్కసారిచూస్తే ఏం కొంప మునిగిపోయిందిలే అని.

"నువ్ రంభవి. ఊర్వశివి. మేనకవి.

మామూలు భాగోతం|



తిలోత్తమవి....”చెప్పుకుపోతున్నాడు రఘురామ్.

‘కాదు. నేను రాధారాణిని’ అందామనుకుంది రాధారాణి. కానీ అతని వాక్ప్రవాహాన్ని ఆపి అతన్తో మాటలు పెంచడం ఇష్టంలేక ఊరుకుంది.

అతను మంత్రిగారి గ్రాండ్‌ఫాదర్‌లాగ వాగ్దానాలు చేసుకుంటూ పోతున్నాడు—“రాధా, నా దేవతా! నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తాను. నీకు బంగారపు తొడుగు చేయిస్తాను. ఎంక తిన్నా తరగని ఆస్తివుంది (మా నాన్నకి). నీకు ఒంటి స్థంభం మేడ కట్టిస్తాను. ఏ పనికయినా సరే, నువ్ కదిలే అవసరమే వుండదు. నీకు కావాల్సినంత విశ్రాంతి. నిన్ను దేవతలా, నా ప్రణయ స్వప్నమూర్తిలా చూసుకుంటాను. అంతే కాదు.....”

నవ్వింది చిన్నగా రాధారాణి.

సంతోషపడి పోయాడు పెద్దగా రఘురామ్. ఆ తరవాత్తరవాత రఘురామ్ ‘హా’శ్చర్యపోయాడు. ఎందుకంటే రాధారాణి అతనికి ఆ మర్నాడు, ఆ మర్నాడుకి మర్నాడు కూడా అస్సలు కనిపించనేలేదు. ఆ రోజుల తర్వాత కనిపించి, తనను చూడనట్టే, తను యెవరో తెలీనట్టే వెళ్లిపోతే నవ్వాలో ఏడవాలో తెలీలేదతనికి. ఏడిస్తే బావుండదని, ఎందుకేనా మంచిదని ఓ వెర్రినవ్వు నవ్వుకొని ఊరుకున్నాడు. అసలు రాధారాణినెలా పలకరించాలో, ఏం మాట్లాడాలో, యేం మాట్లాడకూడదో తెలీక తెగ అవస్థపడిపోయాడు.

*       *       *

“రంభ ఊర్వశి తలదన్నే రమణీలలామ ఎవరీమె” అని ఆ అబ్బాయి అనలేదు. అబ్బాయే అననపుడు అమ్మాయి అనే ప్రసక్తి లేనేలేదు.

కానీ వెంటపడ్డాడు అబ్బాయి.

పడనిచ్చింది అమ్మాయి.

పడిన అబ్బాయిపేరు సూర్యనారాయణ.

పడనిచ్చిన అమ్మాయిపేరు రాధారాణి.

సూర్యనారాయణకి తనను ఎవరూ ఆ పేరుపెట్టి పిలవడం ఇష్టంవుండదు. సూర్యనారాయణకి ఓ కలంవుంది. ఆ కలానికి వో పేరువుంది. ఆపేరు సూర్యశ్రీ. అతను సూర్యా అనిపిలుస్తే పలుకుతాడు. సూర్యశ్రీ అని పిలిస్తే సంతోషంగా పలుకుతాడు. కానీ సూర్యనారాయణా అని పిలుస్తేమాత్రం పలకనే పలకడు. చిక్కడు-దొరకడు, కదలడు-వదలడు, అందడు-ఆగడు లాగ తను పలకడు-ఉలకడు.

అతను కవిత్వం రాస్తానంటాడు. అంతే కాదు. తనసలు సీరియస్‌గా కవిత్వం రాస్తే ఇంక ఏ కవీకూడా తనకి సరిపోడని అతని పృధమయిన నమ్మకం. ఇలా రాస్తూపోతే అతని గురించి చాలా రాయాలి. కానీ ఒక్క విషయం రాయకపోవడం మాత్రం యిటు-సూర్యనారాయణకీ అటు రాధారాణికీకూడా అన్యాయమే అవుతుంది. అదేమిటంటే—

“నీ కన్నులు

చేప నేత్రములు

(అంటే చేపకళ్ళేనా అనాలి. లేదా మీన నేత్రములు అనేనా అనాలి. అంతేగాని చేపనేత్రములు అనకూడదంటే సూర్యశ్రీ వప్పుకోడు.)

నీ అధరములు

దొండ ఫలములు (యిదికూడా అతని ప్రయోగమే!)

ఇవ్వనా

ప్రేయసీ

ఈ పువ్వు

కోసి, నా మనసు

దూసి!” ఈ రకంగా రాధారాణిని పొగుడుతూ, మరో రకంగా మిగతా స్త్రీలను తెగతిడుతూ కొన్నివందల గీతాలు రాశాడు. కొన్ని రాధారాణి వెనకాల నడుస్తూ చదివి, పాడి వినిపించాడు.

ప్రేమగీతాలు రాశాడు-వినిపించాడు

విరహగీతాలు రాశాడు-వినిపించాడు

కాలేజీ కెడుతోంటే కనిపించాడు—

కాలేజీనుంచి వస్తోండగా కనిపించాడు

కనిపించి వినిపించాడు-వినిపించి కనిపించాడు.

నిన్ను ప్రేమించా నన్నాడు.

నువ్వూ ప్రేమించు అన్నాడు.

రాధారాణి ఏమీ మాట్లాడలేదు.

ఆమె ఉదాసీనంచూపిన సూర్యశ్రీ, అనాదిగా వస్తున్న ప్రేమికుల ఆచారాన్ని పాటిస్తూ నువ్వు ప్రేమించకపోతే, నామీద నీ మనసు పడకపోతే చచ్చిపోతానన్నాడు. నా ఆత్మ నీచుట్టూ దయ్యమై తిరుగుతుందన్నాడు.

‘ఎలా చచ్చిపోతావో-పో, ఎలా నీ ఆత్మ దయ్యమై నాచుట్టూ తిరుగుతుందో చూస్తా’ అన్నట్టు చూపింది రాధారాణి.

అన్నంతపనీ చేస్తానన్నాడు సూర్యశ్రీ. రాధారాణి అతన్ని ప్రేమించలేదు సరికదా, కనీసం ప్రేమించినట్టు కనబళ్ళేదు.... సూర్యశ్రీ చచ్చిపోలేదు.

*       *       *

రాధారాణి నాన్నగారు రాధారాణి కోసం తీసుకొచ్చిన పెళ్లికొడుకు శ్రీకాంత్‌కి రాధారాణి చాలా బాగా నచ్చింది.

శ్రీకాంత్ బాగా చదువుకున్నవాడు. చదువుని మించి ఉద్యోగం చేస్తున్నవాడు. ఉద్యో

గాన్ని మించి డబ్బు, పలుకుబడి వున్న వాడు. అన్నిటినీ మించిన అందగాడు.

పెళ్లిచూపుల్లో ఏకాంతంగా రాధా ణితో అతను మాట్లాడిన మాటలు :—

"మువ్వు నాకు నచ్చావు. నాకు దా, పలుకుబడీ వున్నాయి. సొసైటీలో కొక మంచి స్థానంవుంది. అంచేత నాకు లాగ చదువుకున్నదీ, అందచందాలున్నదీ స్టయి లిష్గా వున్నదీ అయిన ఓ భార్య వాలి. అందుకే నిన్ను పెళ్ళిచేసుకుందా మను సంటు న్నాను."

'కానీ నిన్ను నేను పెళ్లి చేసుకోవ నుకో వడం లేదు' అందామనుకొంది రా రాణి. కానీ అతనితో యేమీ మాట్లాడ ద్ధికాక ఊరుకుంది.

తండ్రితో మాత్రం శ్రీకాంత్ తన నచ్చ లేదని చెప్పింది.

* * *

రాధారాణి పెళ్లి—

రఘురామ్‌కి, సూర్యశ్రీకి, శ్రీ ంత్‌కి కూడా శుభలేఖలు పంపించింది రా రాణి. వాళ్ళు ముగ్గురికికూడా రాధారాణి ర్తను చూడాలనే అనిపించింది. తమకన్నా తనికి ఏ విధమయిన అర్హతలు యెక్కువగా వున్నాయో తెలుసుకోవా లనిపించింది.

అయితే రఘురామ్‌కి, సూర్యశ్రీ ఆమె పెళ్ళికి వెళ్ళడానికి అభ్యంతరమే లేక పోయింది. కానీ శ్రీకాంత్‌కి మాత్రము అహం అడ్డొచ్చింది. అతను ధారాణి పెళ్ళికి రాలేదు.

పెళ్లయిపోయింది—

రాధారాణి వాళ్లిద్దరిలోనూ ఏ క్కరినీ కూడా పెళ్లిచేసుకోలేదు కాబట్టి, అ నరకటి వైరం మరచిపోయి వొకటైపోయా రఘు రామ్, సూర్యశ్రీ.


పెళ్లయ్యాక స్నేహితులందరితో బాటు రఘురామ్‌కి, సూర్యశ్రీకి కూడా భ ను పరి చయం చేసింది రాధారాణి.

'వొకంచె ఏం బాగున్నాడు వీడు' అను కున్నాడు రఘురామ్.

'వీవికంటెన్
వేయిరెట్లు నేన్
బాగుండెదవ్' అనుకున్నాడు స ర్యశ్రీ.

కానీ పైకి మాత్రం—

"మిమ్మల్ని కాదని వీణ్ణి చేసుకు రాధా రాణి మీ కాలిగోటికి పోల్తాడండీ వీడు?" అడిగాడు రఘురామ్ సూర్యశ్రీని.




సూర్యశ్రీకూడా ఏమీ తక్కువ తినలేదు. (ఎంతయినా పెళ్ళిభోజనం కదా!) "వొక్క కవిత్వం రాదుగానీ మీకేమండీ! అసలు మీ అంత అందమయిన వాడు, డబ్బున్నవాడు ఈ రెండుమూడు తాలూకాల్లో వున్నాడా?" అన్నాడు రఘురామాన్ని.

'నీ కవిత్వం చచ్చినట్టే వుంటుందిలే. అయినా నాకు డబ్బుందని పెళ్లి పందిట్లో గట్టిగా అరుస్తావెందుకు? వెల్తు టాక్స్‌వాళ్ళు నన్ను మూసెయ్యాలనా?' తనలో తనే విసు క్కున్నాడు రఘురామ్.

ఈలోపున రాధారాణి వాళ్లికేసి వంటరిగా వచ్చింది-వాళ్ళకి తనొక అవకాశం యిస్తు న్నట్టు.

"రాధారాణీ, నీ పెళ్లికివచ్చి యిలా అడ గడం...."

"అంత బాగుండదేమో కానీ" సూర్యశ్రీ మొదలుపెట్టిన వాక్యాన్ని రఘురామ్ సాగ దీశాడు కానీ, ఏకదమన అడిగేయడం ఇద్ద రికీ చేతకాలేదు.

వాళ్లేం అడుగుతార్లో, అసలు వాళ్లిద్దర్నీ పెళ్లికి ఎందుకు పిలిచిందో రాధారాణికి తెల్సు. అయినా అదేదో వాళ్లచేతే చెప్పించి,తమాషా చూద్దామని రెట్టించి అడిగింది :— "ఊఁ అంత బావుండదేమో కానీ!"

ధైర్యం వచ్చేసింది వాళ్లిద్దరికీ.

"మా యిద్దరికన్నా నీ భర్తకి అందం ఎక్కువా, అయిశ్వర్యం ఎక్కువా, హోదా ఎక్కువా? ఎందుకు చేసుకున్నా వతన్ని?" అంటూ అడిగేశారు జంటకవుల్లాగ.

రాధారాణి హాయిగా నవ్వేసింది. ఆ తరు వాత చెప్పేసింది—

"నన్ను వొక దేవతలాగ ఆరాధించి, నాకు వొంటి స్థంభం మేడకట్టించి, నన్ను పువ్వుల్లోపెట్టి పూజిస్తానన్నది వొకరు. నా మీద కవిత్వాలల్లుతూ, నన్ను ప్రణయసమ్రా ట్టుగా చేస్తానన్నది మరొకరు. సొసైటీ సర దాల కోసం నన్నొక పంచెవన్నెల రామచిలు కను చేస్తానన్నది ఇంకొకరు.

కానీ నా భర్త—అతను మీ దృష్టిలో ఆఫ్టరాల్ వొక గుమస్తాయే కావచ్చు. నన్ను నన్నుగా ప్రేమిస్తాడు. తోటి మనిషిగా గౌర విస్తాడు. అదినుంచీ ఆడదాని దౌర్భాగ్య మేమిటో గానీ ఆమెను మగవాడు అందల మేనా ఎక్కిస్తాడు. అధోగతికయినా చేరు స్తాడు. కానీ నా భర్త—స్త్రీకూడా వొక మనిషి అనీ, ఆమెకీ సుఖం-దుఃఖం-ఆనం దం-విషాదం వుంటాయని తెలిసున్నవాడు. స్త్రీకి ఎటువంటి స్థానమివ్వాలో తెలిసున్న వాడు. ఎందుకు నేనింత ధిమాగా చెప్పగల్గు తున్నానంటే — అతను మీలాగ ఊహల్లో కాకుండా వాస్తవంలో బతికేవాడు. అందుకే అతన్ని పెళ్లి చేసుకున్నాను." □